రాగం :

తాళం :

రచన : డా॥ గరికిపాటి నరసింహారావు

సంగీతం :

గానం :

# 123. ఏ భాష పోషించుటే భాగ్యమని

సీ॥ ఏ భాష పోషించుటే భాగ్యమని యెంచి
కేలపల్లకి నెత్తె కృష్ణ విభుడు
ఏ భాష మేల్గోరి యింగ్లీషు దొర బ్రౌను
తాటాకులకు గ్రంథ దర్పమిచ్చె
ఏ భాష వారలకొక రాష్ట్రము కోర
పొట్టి శ్రీరాములు పుట్టి మునిగె
ఏ భాష గౌరవంబినుమడింపగ జేయ
రథమెక్కి చాటించె రామారావు !

తే॥గీ॥ అట్టి మన భాషనే మీరు నెట్టివేసి
పరుల భాషను ప్రేమింప ఫలముగలదే !
తల్లిగాదని పినతల్లిదయకు నేడ్చి
రెంటికిని చెడిపోవుదురేలనయ్యా !